విషయము నంబరు:- 111

విషయము:- స్థల వినియోగ మార్పిడి సర్వే నం.65/1 వాల్తేరు వార్డు (దత్తు బంగళా) సిరిపురం జంక్షను, కరక చెట్టు రోడ్డు గూర్చి.

------

ఎజెండా నోటు :-

శ్రీ రాముబ్రహ్మం స్వర్గీయ శ్రీ కె.యస్.దత్తుగారి కుమారులు తే 10-8-87 దీన ఉడాకు ఒక మహజరు సమర్పించారు. తే 23-10-82 దీ విశాఖపట్నణం అప్పటి కలక్టరు వారి మీటింగు ముసాయిదా తీర్మానముల ననుసరించి, ఒక వాణిజ్య సముదాయము అంతస్థులతో దత్తు బంగళా ఏరియాలో కట్టడానికి తలపెట్టి యున్నారు. సదరు కట్టడానికి ఉడా వారి అనుమతి కోసం ఒక లేఖ వ్రాసారు.

ఉడా కరక చెట్టు రోడ్డు వెడల్పు చేయు కార్యక్రమం గతంలో చేపట్టారు. ఈ రోడ్డు విస్తరణలో శ్రీ కె.యస్.దత్తుగారి స్థలం రోడ్డు విస్తీర్ణ భాగంలో సుమారు 2500 చ.గ. ఏరియా పడినది.

ఉడా వారు మరియు ఆ పై స్థలం యొక్క వారసులైన శ్రీ రాముబ్రహ్మం, శ్రీకృష్ణ కుమార్, మరియు శ్రీ ఆనంద్‌లతో అప్పటి విశాఖ జిల్లా కలక్టరువారు, ఒక మీటింగు తే 23-10-82 దీన పెట్టి, రోడ్డు విస్తరణ కార్యక్రమం గూర్చి నొక్కి వక్కాణించారు. ఆ మీటింగులో ఈ క్రింది విషయములు పొందుపరారు.

1. స్థలంలో నున్న ప్రహరీగోడ, పడగొట్టడం, మరల కట్టడానికి కావలసిన పైకం ఉడావారు స్థలం యజమానికివ్వగలందులకు, అంచనా మేరకు డబ్బు యిస్తే వారు కట్టుకోవడానికి, లేనట్లైన ఉడా కట్టి యివ్వడానికి నిర్ణయించడ మైనది.

2. రోడ్డు విస్తరణకు కావలసిన సుమారు 2500 చ.గ. నకు ఉడావారు 3 ఇండ్ల స్థలములు ఒక్కొకటి 400 చ.గ. చొప్పున, గసపల్లి లేఔటులో వారికి యివ్వడానికి తదుపరిమిగతా ఏరియాకు స్థలం ఖరీదు రెవిన్యూ లెక్కల ప్రకారం రెండు రోజులలో వారికి ఉడా జమ చేయడానికి అంగీకరించడ మైనది.

3. రోడ్డు విస్తీర్ణంలో పడగొట్టిన కట్టడములకు కావలసిన సిమ్మెంటును ఉడావారు ఎస్టిమేటు ప్రకారం వారికి యివ్వడానికి నిర్ణయించడ మైనది.

4. విద్యుచ్ఛక్తి లైనులు మరియు నీటి సరఫరా లైనులు మార్చుటకయ్యేన ఖరీదు ఉడా భరించుటకు నిర్ణయించడ మైనది.

5. రోడ్డు వెడల్పు చేయుటకు కావలసిన స్థలం అనగా సుమారు 2500 చ.గ.మినహా మిగిలిన 4500 చ.గ. స్థల వినియోగ మార్పిడికి మరియు వాణిజ్య సముదాయము కట్టుకొనుటకు, బిల్డింగు క్రింది భాగం పార్కింగు ఏరియా వదులుటకు నిర్ణయించడ మైనది.

6. పై నుదహరించిన షరతులను ఆచరణలో పెట్టిన వారం రోజులలో యజమాని రోడ్డు వెడల్పుకు కావలసిన స్థలం ఉడా వారికి అప్పజెప్పటకు నిర్ణయించడ మైనది.

.. 2వ పేజి.

24/10/87.

పై నుదహరించిన షరతులకు లోబడి, ఉడాకు కావలసిన స్థలం అనగా రోడ్డు వెడల్పును సుమారు 2220 చ.గ. స్థలం యివ్వడం జరిగినది. అందుకు ప్రతిఫలంగా ఉడావారు ఆ స్థల యజమానికి, ఉడా దసపల్లా లేఔటులో నున్న 4 యిండ్ల స్థలములు నం., 48, 75, 76, 78 లు యివ్వడం జరిగినది. మిగతా భూమికి డబ్బు అనగా రూ. 1,10,200/- లు యివ్వడం జరిగినది. రోడ్డు వెడల్పు చేయడం మరియు అభివృద్ధియోగం లోనికి వచ్చినది.

ఈ పై స్థల యజమాని గతంలో ఒక హోటల్ కట్టుటకు పెర్మిషను గూర్చి ఉడా ఆమోదము కోసం అభ్యర్థనను ఉడా వారి గతంలో అంగీకరించిన విధంగా ఆఫీసు భవనములు కట్టుటూ క్రింది అంతస్తు ఖాళీగా పార్కింగ్ కోసం వదలవలెను ఉంది కావున హోటలు నిర్మాణమును తిరస్కరించడం జరిగినది.

పైనుదహరించిన మీటింగు తీర్మానం నం.5, ననుసరించి శ్రీ రామబ్రహ్మం మరల వారి మిగిలిన స్థలం అనగా సుమారు 4780 చ.గ. లలో ఒక అంతస్తులలో కూడిన భవన నిర్మాణం తల పెట్టారు. క్రింది అంతస్తు ఖాళీగా పార్కింగునకు వదలివేస్తూ, మొదటి అంతస్తు ఆఫీసులు మిగతా అంతస్తులు సిరిపురం జంక్షన్ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని, పట్టణము నివాస యోగ్యమైన గృహ సముదాయంగా కట్టుటకు నిర్ణయించారు.

ఈ పైనుదహరించిన దస్పల్లా బంగళా ఏరియా సిరిపురం జంక్షన్, ఉడా మెయిన్ ఆఫీసుకు దగ్గరగా, ఉడా వాణిజ్య సముదాయము'' ఉద్యోగ భవనం'' నకు అతి చేరువలో యున్నది. మరియు ఆ స్థలంనకు అన్నివైపులా రోడ్డులు కలవు.

ఈ పై కారణాల దృష్ట్యా, మరియు గతంలో జరిపిన కలక్టరుగారి మీటింగు తీర్మానంల దృష్ట్యా ఈ పై అంశమును, ఉడా బోర్డు ముందుంచడ మైనది. స్థల మార్పిడి నివేశన నుండి వాణిజ్యమునకు మార్పిడి కై ప్రభుత్వం వారికి సిఫారసు చేయ వలసిందిగా, ప్రభుత్వం వారి ఆమోదము కోసం పంపగలందులకు బోర్డుకు సమర్పించడం జరిగినది.

Sd/- 24/10/87.

SUBJECT NO.111

Resolved to recommend to the Government for approval of change of land use in S.No.65/1, Waltair ward.

Sd/- 24/10/87.
CHAIRMAN

వాల్తేరు వార్డు ... సర్వే నెంబరు 65/1 లోని స్థల వినియోగ మార్పును ఆమోదించవలెనని ప్రభుత్వము వారికి సిఫార్సు చేయుటకు తీర్మానించడమైనది.

[illegible] 24/10.